రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## పంటలను పరిశీలించిన ఏడిఏ



పంటలను పరిశీలిస్తున్న ఏడిఏ రాజరత్నం

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో పంటలను ఏడిఏ రాజరత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని ఆయన తెలిపారు. పంటలు వేసే సమయంలో భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి 15 ఫిర్యాదులు..

**-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల**

**వికారాబాద్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** డయల్‌యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి 15 ఫిర్యాదులు వచ్చినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేశ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత రెండు వారాలుగా ప్రధానంగా నిధులతో కూడిన సమస్యలు వస్తున్నాయని, ఇట్టి సమస్యలకు వచ్చే బడ్జెట్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా సిసి రోడ్లు, నూతన డ్రైనేజీలు కావాలని, కరెంట్ సమస్యలు, రోడ్డు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇనిస్పెక్టర్ మొహీ ఉద్దీన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి



వికారాబాద్‌లో కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీరిస్తున్న కలెక్టర్





ఫిర్యాదుల స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ తిరుపతిరావు

### వికారాబాద్ కలెక్టరేట్‌లో

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను వారం రోజులలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా అధికారులతో మాట్లాడుతూ...ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తను వందశాతం అందుబాటులో ఉంటానని,ఉదయం 10 : 30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అధికారులందరూ కూడా సమయపాలన పాటించి సకాలంలో ప్రజావాణికి హాజరుకావాలని ఆదేశించారు.ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారులతో మమేకమై వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా కృషి చేయాలని,నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు.కలెక్టర్‌గా అధికారులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,అధికారులు కూడా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో జవాబు దారితనం,పారదర్శకతతో పని దినాలలో పని చేయాలని వారంలో ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలు పర్యటించి పనులలో పురోగతి సాధించాలని తెలిపారు.తమ అధీనంలోని కింది స్థాయి సిబ్బందితో కూడా అధికారులు మంచి సేవలు రాబట్టాలని,నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అధికారులందరూ టీం వర్క్‌గా పనిచేసి రాష్ట్రంలో జిల్లాను టాప్=5లో నిలపాలని అన్నారు.రాబోయే రెండు మూడు రోజులలో కలెక్టర్ కార్యాలయంలో బయోమెట్రిక్,సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.బయోమెట్రిక్ ఆధారంగానే ట్రెజరీల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం జరుగుతుందని తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 142 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.వచ్చి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్,రాహుల్ శర్మ,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి కలెక్టరేట్‌లో

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** ప్రజావాణి కార్యక్రమంలో ద్వార స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిస్కారించాలని జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ మండలాల నుంచి తమ సమస్యలు తెలపడానికి వచ్చిన వారి దగ్గర నుంచి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిస్కారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 35 దరఖాస్తులు వచ్చాయని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## జిల్లా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ కొటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాకు పోలీస్ శిక్షణ కొరకు రాబోయే పోలీస్ సిబ్బందికి వసతులతో ఎలాంటి ఇబ్బంది ఉండకుండా ఏమైనా మరమ్మతులు ఉన్నట్లు అయితే వెంటనే పూర్తి చేయాలనే లక్ష్యంతో సోమవారం జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి వికారాబాద్ జిల్లాలోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరేడ్ గ్రౌండ్,బ్యారేక్‌లు,మంచి నీటి సౌకర్యం,మరుగుదొడ్లు,బాత్రూంలు,తరగతి గదులు మొదలగున వాటిలలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏమైనా మరమ్మతులు ఉన్నట్లు అయితే వెంటనే పూరినత చేయాలని ఏమైనా మేజర్ మరమ్మత్తులు ఉన్నట్లు అయితే ఉన్నత అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ కొటిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్,డిటిసి డిఎస్పీ విజయ్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాహిత బడ్జెట్

**- అభివృద్ధి సంక్షేమాల సంబరాల బడ్జెట్**

**- విద్యారంగంకు 19,03 కోట్ల కేటాయింపు హర్షదాయకం**

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** రాష్ట్ర అసెంబ్లీలో నేడు ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తు తెలంగాణకు బంగారు బాటలు వేస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల బడ్జెట్‌గా ముఖ్యంగా రైతు బడ్జెట్‌గా మంత్రి అభివర్ణించారు. గ్రామాల, పట్టణాల గతినే మార్చుతున్న పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలకు 5609కోట్లు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్‌లకు 3210 కోట్ల కేటాయింపు గొప్ప విషయం అన్నారు. ఈ బడ్జెట్‌లో తాను నిర్వహిస్తున్న విద్యా శాఖకు రూ.19,093 కోట్ల కేటాయించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యాశాఖకు సంబంధించి 7289 కోట్లతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పనులు కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా యూనివర్సిటీలలో మౌళిక సదుపాయాల కల్పనకు రూ.500 కోట్ల కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మహిళ, అటవీ యూనివర్సిటీలకు రూ. 100 కోట్ల నిధులు కేటాయింపు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పేదలపై భారం పడకుండా విద్యా, వైద్యం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజామోద బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్

**- జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టుకునే అర్హులైన లబ్ధిదారులకు మూడు లక్షలు కాదు ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలి, 2022 బడ్జెట్‌లో సొంత జాగ ఉన్నోళ్లకు రూ.3లక్షల చొప్పున ఇస్తామని చెప్పి, ఒక్కరికి కూడా ఇవ్వలేదు. నియోజకవర్గానికి 2000 మందికి కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.5లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలి. గతంలో కూడా రుణమాఫీ గురించి బడ్జెట్‌లో చెప్పినారు కానీ ఎటువంటి కార్యరూపం దాల్చలేదు. నిరుద్యోగ యువత కూడా నిరుద్యోగ భృతిని బడ్జెట్లో కేటాయించలేదు. ఈ బడ్జెట్ అంతా కూడా ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని చేసినది. ఎన్నికల సమయం కాబట్టి ఏదో మళ్లీ వాగ్దానాల రూపంలో ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజలను మభ్యపెట్టి గెలవాలని చూస్తున్నారు. ఆర్టీసీకి రూ.1500 కోట్లు కేటాయిస్తామని చెప్పి వంద కోట్ల సాయం కూడా చేయలేదు. పన్నుల రూపంలో అత్యధికంగా ఆదాయం వచ్చే రంగారెడ్డి జిల్లా బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారు. ఈసారైనా ప్రాజెక్టును పూర్తి చేస్తారని ఆశించినం కానీ బడ్జెట్లో ఆ ప్రాజెక్టును మరిచారు.

## సైబరాబాద్ సీపీఓలో కంటి వెలుగు వైద్య శిబిరం

**- శిబిరాన్ని ప్రారంభించిన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర**

**- ఐదు రోజుల పాటు వైద్య శిబిరం**



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండో దఫా కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని సీటీసీలో సీపీ స్టీఫెన్ రవీంద్ర ప్రారంభించి కంటి పరీక్షలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని రూపొందించారన్నారు. కమీషనరేట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఆధ్వర్యంలో 15 మంది వైద్య బృందం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని సిబ్బంది అందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కళ్లద్దాలు అందించడం, చికిత్స నిర్వర్తిస్తారన్నారు. 5 రోజుల పాటు కొనసాగే కంటి వెలుగు కార్యక్రమం ప్రతి రోజు ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రతి రోజు 250 మంది సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబ్బంది అందరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కంటి వెలుగు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని పౌరులందరికీ కంటి స్క్రీనింగ్, విజన్ పరీక్షను నిర్వహించడం, కళ్ల జోళ్లను ఉచితంగా సమకూర్చడం, సర్జరీలు, ఇతర చికిత్సలను ఉచితంగా ఏర్పాటు చేయడం, సాధారణ కంటి వ్యాధులకు మందులను సమకూర్చడం, హానికరమైన కంటి వ్యాదుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని ప్రభుత్వం ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు మందులను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ రియాజ్, సీటీసీ ప్రిన్సిపాల్ ఏడీసీపీ రామచంద్రుడు, ఏడీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ కృష్ణ, ఎస్టేట్ ఆఫీసర్ ఏసీపీ మట్టయ్య, రంగారెడ్డి డీఎంహెచ్ఓ డాక్టర్ సృజన, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి రాము, ఆర్ఐలు వెంకటస్వామి, అరుణ్, సీటీసీ వైద్యులు డాక్టర్ సరిత, డాక్టర్ సుకుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మారథం

**☛బీఆర్ఎస్, బీజేపీల నాటకాలు తిప్పి కొడతాం**

**☛రమేష్, రాకేష్ మహారాజ్‌ల ధీమా**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తాండూరు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధమైనారని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.రమేష్ మహారాజ్, మాజీ జడ్పీటీసీ ఎం.రాకేష్ మహారాజ్ ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సక్సెస్ అయిందని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో హాత్ జోడో యాత్ర తొలిరోజే బషీరాబాద్‌లో విశేష స్పందన లభించిందని తెలిపారు. తమ కుటుంబమంతా కాంగ్రెస్ వైపే ఉందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు తరిమికొడతారని వ్యాఖ్యానించారు. సోమవారం తాండూరులోని సిండికేట్ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీలో చీలికలు తీసుకురాలేరని స్పష్టం చేశారు. ఇక్కడ వారసత్వ రాజకీయాలకు తావు లేదని, ఐకమత్యంతో పని చేసి ఎన్నికల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. 9 ఏండ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో దేశం, రాష్ట్రం వెనకడుగు వేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కరువైందన్నారు. టీఆర్ఎస్ పాలనలో అంతా మోసాలేనని, పేద ప్రజల జీవన పరిస్థితులు క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాండూరుకు చెడ్డ పేరు తెచ్చిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని తరిమి కొట్టే తరుణం ఆసన్నమైందని అన్నారు. పక్క రాష్ట్రాల్లో కూడా ఈ నేతల పేరు చెబితే అవహేళన చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తుల వల్ల తాండూరుకే చెడ్డ పేరు వచ్చిందని మండిపడ్డారు. బీజేపీ, టీఆర్ఎస్ ఆడుతున్న నాటకాలను తిప్పి కొట్టి స్వచ్ఛమైన పరిపాలన కోసం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ రెండు పార్టీలపై నివేదిక రూపొందించి ప్రజల్లోకి వెళ్లి ఎండగడతామని రమేష్, రాకేష్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లేదంటున్న ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఆయన వెంట వెళ్లిన వారంతా అసలైన కాంగ్రెస్ నాయకులు కాదని గుర్తు చేశారు. ఊరూరా ప్రజల గుండెల్లో కాంగ్రెస్ జెండా నాటుకు పోయిందని చెప్పారు. బషీరాబాద్ మండలంలో ఇవాళ జరిగిన జోడో యాత్రకు విశేష స్పందన లభించిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చేసే అరాచకాలకు అధికారులు మద్ధతు తెలపరాదని సూచించారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, పెద్దేముల్ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్, జనార్ధన్‌రెడ్డి, ఎం.ఏ.అలీమ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తాం

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**-కొత్తూర్ మండలం సిద్దాపూర్ నుంచి ప్రారంభమైన యాత్ర**



యాత్రను ప్రారంభిస్తున్న టీపీసీసీ

**కొత్తూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామం నుంచి సోమవారం ప్రారంభించారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్ర ప్రారంభం సందర్భంగా ఏరా ్పటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల నుండి దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ యాత్రలో ఆయనతో పాటు పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రతిచోట ఆగుతూ ప్రజల్లో మాట్లాడుతూ కర్షకులను కార్మికులను ప్రజలను, మహిళలను కలుసుకుని వారితో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజల బ్రతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావాలని, తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేయి చేయి కలిపి వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించాలన్నారు.

ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్‌నాయక్, మన్నె దేవేందర్, నందిగామ మండల అధ్యక్షుడు జంగా నరసింహా, దేపల్లి కుమార్‌గౌడ్, అశోక్, చిలకమర్తి నరసింహా, తీగాపూర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణ

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ సోదరసమానులు : అమోయ్ కుమార్**

**-అమోయ్ కుమార్ సమర్థవంతమైన కలెక్టర్ : హరీష్**

**-నూతన కలెక్టర్‌కు స్వాగతం..బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు**





వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఈవిషయంలో వారు ఏప్రాంతానికి బదిలీపై వెళ్లినా తమకంటూ ఒక గుర్తింపును, మంచి పేరు సంపాధించుకోవాలని ఈవిషయంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై రంగారెడ్డిజిల్లా కలెక్టర్‌గా వెళ్లిన హరీష్ తనకు సోదర సమానులని తాము రంగారెడ్డి జిల్లాలో కలిసి పనిచేశామని మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు స్వాగతం, బదిలీపై వెళ్లిన కలెక్టర్ హరీష్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదిన్నర పాటు విధులు నిర్వహించి మరింత అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చిన ఘనత హరీష్‌కు దక్కుతుందన్నారు. కలెక్టర్ హరీష్ మేడ్చల్ ప్రజలకు అందించిన సేవలను అధికారులు కొనియాడారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్లిన కలెక్టర్ హరీష్, నూతన కలెక్టర్ అమోయ్ కుమార్‌లను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. పూలమాళలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి కలెక్టర్ హరీష్‌కు వీడ్కోలు పలికారు. కీసరగుట్ట వేదపండితులు కలెక్టర్ అమోయ్‌కుమార్, హరీష్‌లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, ఏనుగు నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, టిజిఓ అధ్యక్షులు, డీసీఓ శ్రీనివాస్‌మూర్తి, ట్రెస్మా జిల్లా అధ్యక్షులు గౌతమ్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, చైర్‌పర్సన్లు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కృతజ్ఞతలు తెలుపుతున్న నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్, బదిలీపై వెళ్తున్న హరీష్

## పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**- కలెక్టరేట్‌లో ఫిర్యాదు**



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అవుశాపూర్ గ్రామంలో దాదాపు మూడు కోట్ల రూపాయల విలువ గల పార్కు స్థలం అన్యాక్రాంతం అవుతుందని అట్టి స్థలాన్ని రక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ వార్డు సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలోని న్యాసిటీ వెంచర్‌లోని సర్వేనెంబర్లు 255,261 నుండి 264 వరకు గల పార్కు స్థలం దాదాపు ( అర ఎకరం ) 2400 గజాల స్థలాన్ని కొందరు అక్రమార్కులు అక్రమణకు పాల్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు 40 ఎకరాల వెంచర్‌లో ప్రజాప్రయోజానాల అవసరాల కొరకు వెంచర్ నిర్వహకులు అప్పట్లో అర ఎకరం స్థలాన్ని పార్కుకు కేటాయించి వదలిపెట్టగా కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విలువైన పార్కు స్థలం అన్యాక్రాంతం కావడానికి జిల్లా పంచాయతి ఉన్నతాధికారుల ప్రమేయం ఉన్నట్లు గ్రామ ప్రజాప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో విచారణ చేపట్టి పార్కు స్థలాన్ని రక్షించాలని కోరుతూ ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, ధీరావత్ రవినాయక్, నాయకులు పెద్దొళ్ల సాయిలు,మాజీ వార్డు సభ్యుడు కంచర్ల వెంకట్ రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## పది పరిక్షల్లో సత్తా చాటాలి

**-హైస్కూల్‌లో విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం**


విద్యార్థులకు ఆల్పాఆహారం అందజేస్తున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి

**నందిగామ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటి,హైస్కూల్‌కు నందిగామకు మంచి పేరు తెవాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.సోమవారం హైస్కూల్‌లో పది విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహణలో భాగంగా సాయంత్ర వేళలో ఆల్పాహారం కేంద్రాన్ని సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు.పదవ తరగతి పరీక్షలకు ప్రీపేరవుతున్న విద్యార్థులు సమయాన్ని వృధ్ధా చేయకుండా చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎవి ధీనిష్,విద్యా కమిటీ చైర్మన్ జాంగారి రాములు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన దాసరి అడివమ్మా మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ దహన సంస్కారాలకు 3వేల ఐదు వందల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చీపునుంతల గ్రామ మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు,వార్డు మెంబర్ శ్రీశైలం గౌడ్,గ్రామ పెద్దలు గుమ్మడి పెంటయ్య,చెన్నకేశవులు,కొత్ర గుమ్మడి చెన్నకేశవులు,పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన జడ్పిటిసి



**తలకొండపల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
రాంపూర్ గ్రామంలో ఇటివల చంద్రధన-వెల్జాల్ మార్గంలో యాక్సిడెంట్‌కు గురైన కుటుంబాలను జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పరామర్శించి మనోధైర్యం చెప్పారు.బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామని అన్నారు.పరామర్శించిన వారిలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మణెమ్మ,యాదయ్య, నాయకులు మహేష్,జానయ్య,సప్పిండి జంగిలి,శ్రీను,మనోహర్,తిక్కల నరసింహ, సంపత్ కుమార్,ఎండి రిక్మద్దీన్,నరసింహ, తిరుపతయ్య, ఉన్నారు.

**దుర్గాభవాని బైక్ పాయింట్‌ను ప్రారంభించిన జడ్పిటిసి**
తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గా భవని బైక్ పాయింట్ ప్రోను జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్,పోతుగంటి యాదయ్య,ఎస్ఐ వెంకటేష్, వార్డు మెంబర్ విటల్,రవి కుమార్,మల్లేష్, సిత,రవి, నర్సింహా, రాజు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో శివస్వాముల మహాపడి పూజ

**తలకొండపల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ శివనామస్మారణంతో మారుమోగింది.రమేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన శివస్వాముల మహాపడిపూజ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి పాండు,వార్డు సభ్యులు విజయ్ కుమార్,శరత్ కుమార్,రాజు గుప్తా,రాజేందర్ రెడ్డి,కృష్ణయ్య, రవి, అశోక్,శరత్,గురువయ్య,రమేష్,పాల్గుణ,తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాలకు విరాళం



**తలకొండపల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించబోయే బొడ్రాయి,గ్రామదేవతల పండుగలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు సహాయంగా 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు.గ్రామంలోని దేవతల పండుగలు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని వెంకటాపూర్ గ్రామంలోని ప్రజలు సంతోషాలతో ఉండాలన తనవంతు సహాయంగా 50వేల రూపయాలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ యాదవ్,ఎంపిటిసి సుదర్శన్ రెడ్డి,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**-జడ్పిటిసి దశరథ్ నాయక్**

**కడ్తాల, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:**
కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల జడ్పిటీసి జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని గానుగుమర్ల తండాలో గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం పేదవాడిని దృష్టిలో పెట్టుకుని పేదవాళ్ళ సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లి మోత్యనాయక్, సర్పంచ్ హంస మోతియ్య, ఉపసర్పంచ్ శారదపండు, డైరెక్టర్ సేవ్యనాయక్, వార్డు సభ్యులు శ్రీనునాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్, లక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండునాయక్, కోఆప్షన్ సభ్యులు సూర్యనాయక్, లక్‌పతినాయక్, మోతియ్య, రాజు, కిషన్, జగన్, సక్రు, వినోద్, సెక్రటరీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.


కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జడ్పిటిసి దశరథ్‌నాయక్

# 12నుంచి 16వరకు వెల్జాల్‌లో బ్రహ్మోత్సవాలు

**తలకొండపల్లి ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఈ నెల 12 నుంచి 16వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సిఎల్ సంగిత శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.వెల్జాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట,కళ్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ నెల 12న ఉదయం గణపతి పూజ, సాయంత్రం విగ్రహాల ఊరేగింపు,ప్రదోష పూజ మరియు భజన కార్యక్రమం 13న గోపూజ,పంచాంగ వ్యాప్రాసనం,దీపారాధన నాంది వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతో భద్ర సుదర్శన మంట ఆరాధనలు సాయంత్రం తీర్థప్రసాదా వితరణ,సంస్కృతి కార్యక్రమాలు 14న గణపతి పూజ,హోమం యంత్రం మంగళహారతి మంత్రపుష్పం,సంస్కృతి కార్యక్రమం 15న గణపతి పూజ,గోపూజ, యాగశాల ప్రవేశం,ప్రసాదం అన్నదాన కార్యక్రమం సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారిచే ప్రవచనాలు చెప్పబడును 16న గణపతి పూజ,గోపూజ,ఉదయం 9గంటలకు యంత్ర స్థాపన,విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్ట 11 : 30లకు శ్రీ వేదాది లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడును.మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గల వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నందున ఈ బ్రహ్మోత్సవాలు హాజరు కావాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. నూతనంగా గ్రామంలో పెద్ద ఎత్తున బ్రహ్మోత్సం కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.పత్రికా అందజేసిన వారిలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్‌లు సంగిత శ్రీనివాస్ యాదవ్,రమేష్ యాదవ్,ఎంపిటిసిలు అంబాజీ,సునీత,సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి,భాస్కర్,కిషన్ రెడ్డి,భాస్కర్ రావు,శేఖర్ గౌడ్,జగన్ నరసింహ, తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

# పెండింగ్ ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**


ఆందోళనలు చేస్తున్న ఏబీవీపీ నాయకులు.

**మహేశ్వరం, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో ఫీజ్‌రియాంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్న రూ.5,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని మహేశ్వరం అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహేశ్వరం నగర కార్యదర్శి జమాల్‌పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. స్కాలర్ షిప్‌లను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులు పై చదువులకు దూరమవుతున్నారని, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు యాజమాన్యం ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గోడపత్రిక విడుదల...**
మహేశ్వరం ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో వీరపట్నంలో జరగబోయే 1వ జిల్లా సమ్మేళనం విజయవంతం చేయాలని నగర కార్యదర్శి జమాల్‌పూర్ రాఘవేంద్ర అన్నారు. మహేశ్వరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా విద్యార్థుల సమ్మేళనం సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏబీవీపీ అతిపెద్ద సంస్థగా ఎదిగి ఎన్నో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నేడు రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలపై పోరాడి విద్యార్థులకు న్యాయం చేస్తుందన్నారు. జిల్లా విద్యార్థుల సమ్మేళనం ఈనెల 8వ తేదిన వీరపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యార్థుల సమ్మేళనంలో తెలంగాణలో ఉన్న విద్యరంగా సితీ జిల్లా సితి అలాగే రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలు నిరుద్యోగ సమస్యలకు పలు తీర్మాణాలు ప్రవేశపెట్టి రాబోయే రోజుల్లో పరిష్కారించే దిశగా ఏబీవీపీ కార్యచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్యామ శ్రీకాంత్, నాయకులు మురళీ రాజేష్, సాయితేజ, వినయ్, చంటి, పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనవత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దారి కావాలని కలెక్టరుకు శ్రీరామ్‌నగర్ గ్రామ రైతులు వినతి

**మొయినాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
పంట పోలానికి వెల్లడానికి దారి కావాలంటు రంగారెడ్డి జిల్లా కలెక్టరును కలిసిన 15 మంది రైతులు, మొయినాబాద్ మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామంలో సర్వేనెం 146, 145, 144 లో గల పట్టా భూములకు దారి కావాలంటు జిల్లా శ్రీరామ్‌నగర్ గ్రామ రైతులు బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి విజయ్‌ఆర్యా క్షత్రీయ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు కలెక్టరుతో మాట్లాడుతూ... మా తాత ముత్తాతల నుండి సర్వేనెం 147 గల లవాణ్ భూమిలో నుండి వెళ్లి వ్యవసాయం చేశారని అన్నారు, మాతాతల ముత్తాతల తరువాత మా తండ్రులు, ఇప్పుడు మేము దాదాపు 15 మంది రైతులు వ్యవసాయం చేస్తున్నామని అన్నారు, వ్యవసాయం పనిముట్లు ట్రాక్టర్లు, వరి మిషన్‌లు, కూరగాయాలు వేస్తే, వాటిని మార్కెట్‌కు చేరవేయడానికి పంటలను తీసుకెళ్లడానికి వాహనాల రాకపోకలు లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని తెలిపారు, వర్షాకాలంలో ట్రాక్టర్లు దిగబడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉందని, ఒక వంద మీటర్ల పొడవు మేము మోర్రం మట్టి వేయకుండా రెవెన్యూ అధికారులకు పిర్యాదుచేస్తున్నారని, మేము వ్యవసాయం చేయడానికి మట్టిరోడ్డు వేయాలని అనుకుంటున్నామని, ఎన్నో ఎన్నో ఏండ్ల నుండి నక్షబాట మాదిరిగానే సర్వేనెం 147 భూమిగుండా వెళ్లామని, ఇప్పుడు ఆ దారి లేకపోతే మాకు మా పరిస్థితి ఎమిటని, మేమంతా వ్యవసాయం పై ఆదారపడి బ్రతుకుతున్న కుటుంబాలని లేదంటే మాకు పట్టభూములకు వెల్లడానికి దారి లేకపోతే వ్యవసాయం చేయకపోతే మా కుటుంబాలు రోడ్డున పడుతాయని కలెక్టరుకు విన్నవించుకున్నారు, మాకు లవాణ్ భూమి నుండి దారి ఇచ్చి మాకుటుంబాలను రోడ్డున పడకుండా చూడాలని జిల్లా కలెక్టరు వద్ద వారి గోడు వెల్లబోసుకున్నారు, ఈ విషయం పై జిల్లా కలెక్టరు స్పందించి నేను కచ్చితంగా అక్కడ మండల తహశిల్దార్ తో విచారణ చేపించి మీకు సహాయం చేస్తానని హామిఇచ్చారు, అనంతర అక్కడ నుండి మండల తహశిల్దార్ అశోక్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, తహశిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టరు ఆదేశాలు చేస్తే కచ్చితంగా రైతలకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు, ఈ కార్యాక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యాదర్శి విజయ్‌ఆర్యా క్షత్రియా, వార్త విలేకరు కర్రోళ్ల శ్రీధర్, శ్రీరామ్‌నగర్ గ్రామ రైతులు మానుక సుదాకర్, మానుక ప్రభాకర్, గ్రామ రైతులు తదితరులు పాల్గోన్నారు.


రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీరామ్‌నగర్ గ్రామ రైతలు, బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి విజయ్‌ఆర్యా క్షత్రియ, కర్రోళ్ల శ్రీధర్

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోండి : కౌన్సిలర్ లక్ష్మణ్


ఆదర్శనగర్ కాలనీలో ఏబి పిఎంజెఏవై నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి06, ప్రభాతవార్త:** దేశ ప్రజల ఆరోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. ఆరోగ్య యోజన పథకం క్రింద పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే కుటుంబానికి ఉచితంగా రూ. 5లక్షల వరకు వైద్యం పొందే వీలు ఉంటుందని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో సోమవారం ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం నమోదు కార్యక్రమాన్ని చెక్కాల లక్ష్మణ్ ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ప్రత్యేక గుర్తింపు కార్డు పొందింతే ఉచితంగా ఆరోగ్య మోజన పథకంలో సభ్యులుగా చేరిపోయినట్లుగా గుర్తిస్తారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ అభివృద్ధితోపాటు ప్రజాసంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ కొనియాడారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులని లక్ష్మణ్ తెలిపారు. కాగా ఆన్‌లైన్ నమోదుకు ప్రజలు ప్రయాస పడతారని భావించి కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ స్వతహాగా మీసేవా కేంద్రం వారిని కాలనీకి రప్పించి అర్హులకు ఆన్‌లైన్ నమోదు చేపట్టారు. దీంతో కాలనీ వాసులు లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బిజేపి నేతలు, కాలనీవాసులు బూత్ కమిటీ అధ్యక్షులు అరుకలి కృష్ణయ్య, వడ్డెరాజు, నాగిళ్ళ లక్ష్మణ్, రమేశ్‌గౌడ్, యాదయ్య, జగన్, రవి, శ్రీను, గుర్రం రాజు, యాదయ్య, సాయమ్మ, యాదమ్మ, నిర్మళ, రజిత, ఆయుస్మాన్ భారత్ సభ్యులు వెంకటేశ్, వినోద్, వంశీ, మహేశ్, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసమే వైఎస్ షర్మిల పాదయాత్ర

**- వైఎస్సార్టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం**


షర్మిలమ్మ పాదయాత్రలో పాల్గొన్న షాద్‌నగర్ నాయకులు.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు, కష్టసుఖాలు తెలుసుకుంటున్నారని వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా హన్మకొండ నందు కొనసాగుతున్న వైఎస్సార్‌టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ పాదయాత్రలో షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం, ఆ పార్టీ షాద్‌నగర్ నాయకులు భాగస్వాములై పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... షర్మిలమ్మ పాదయాత్ర 228వ రోజుకు చేరుకుందని, ప్రతి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను, కష్టసుఖాలను తెలుసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారని, వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇదే స్థాయిలో నియోజకవర్గంలో సహితం ప్రజల శ్రేయస్సు కోసం తమందరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు గోపి నాయక్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు డేవిడ్ రాజు, కొత్తూరు మండల అధ్యక్షుడు బుసజంగన్న, నందిగామ మండల అధ్యక్షుడు నర్సింహా, నాయకులు రాము, జహంగీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాలకు అమోదయోగ్యం : రమేష్‌గౌడ్

**యాచారం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** బారతీయ రాష్ట్ర సమితి అద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నిరుపేదల అభ్యునతికి నిరంతరం కృషి జరుగుతుందని పార్టి మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకర సంఘం కార్యలయంలో విలేకర్లతో రమేష్‌గౌడ్,రాజెందర్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో కేసిఅర్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అన్నివర్గాల అభివృద్దికి న్యాయం జరుగుతుంద న్నారు.ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి సమగ్ర అభివృద్ధి దిశగా పనులను చెపడుతున్నారని పెర్కోన్నారు. గడ్డమల్లయ్యగుడ గ్రామంలో పాదయత్రలో మృతిచెందిన కుటుబాన్ని అన్ని విధాల అదుకుంటామని,మంగళవారం మృతిచెందిన వారి కుటుంబానికి 5లక్షలు,గాయాల పాలైన వారికి అర్థిక సహాయం అందజెయనున్నట్లు తెలిపారు.పాదయాత్రలో యాచారం మండల ప్రజలు నుండి ప్రశాంత్ కుమార్‌రెడ్డికి మంచి స్పందన లభించిందన్నారు.మండలంలో బిఆర్ఎస్ పార్టికి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేస్తున్నారని తెలిపారు.పాదయాత్రలో పాల్గోని విజయవతం చేసిన నాయకులకు కార్యకర్తలకు కృత్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, చైర్మన్ తోటిరెడ్డి రాజెందర్‌రెడ్డి

## నూనె గింజల పంట సాగుపై రైతులు దృష్టి సారించాలి


సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
రైతులు నూనె దినుసుల పంటలపై దృష్టి పెట్టాలని భారతీయ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ రైతువేధికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు పత్తి పంటకు ప్రత్యామ్నాయంగా నూనె దినుసుల పంటలపై దృష్టి పెట్టాలన్నారు. రైతు సంఘం ఎఫ్‌పీవో యొక్క ప్రాధాన్యత, లాభాల గురించి అవగాహన కల్పించారు. మండలంలోని రైతులకు విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి త్వరలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమీషన్ వద్ద వెళ్లేందుకు విద్యుత్ సమస్యలు ఉన్న రైతులు రావాలన్నారు.కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, నాయకులు చంద్రబాబు, చంద్రయ్యగౌడ్, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

**బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం**

**షాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని నేషనల్ ప్లాట్‌ఫాం ఫర్ ద రైట్స్ ఆఫ్ దడిసబుల్డ్(ఎన్‌పీఆర్డీ) జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రెవెన్యూ వ్యయంలో 2016ఆర్‌పీడీ చట్టం ప్రకారం 5శాతం నిధులు వికలాంగులకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అంకెల గారడీ మాటలతో వికలాంగులను మోసం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు.బడ్జెట్‌ను సవరించి వికలాంగులకు 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రాజు, కోశాధికారి రాజశేఖర్‌గౌడ్ ఉన్నారు.

## శాశ్వతమైనవి విద్య-విజ్ఞానం మాత్రమే

**-ఆచార్య డాక్టర్ కసిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

**-పాఠశాల భవన నిర్మాణ దాతలను సన్మానించిన ప్రముఖులు**


చెర్ల అంతిరెడ్డిగూడలో పాఠశాల నిర్మాణ దాతలను సన్మానిస్తున్న ఎంపిపి ప్రియాంక తదితరులు

**నందిగామ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
సమస్త ఈలోకంలో ఏ సంపదలు అక్కరకురావని,శాశ్వతంగా ఉండేది విద్య మరియు విజ్ఞానం మాత్రమేనని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకునేలా కృషి చేయాల్సిన బాధ్యత,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులదేనని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రోపెసర్ ఆచార్య డాక్టర్ కసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం నందిగామ మండలం వీర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చర్ల అంతిరెడ్డి గూడలో కీ.శే.మేడిపల్లి చంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మేడిపల్లి నర్సింహ్మ రెడ్డి,సునిల్ దంపతులు స్వంత ఖర్చులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి వ్యకినతన ప్రాంతం, తమ గ్రామం,తన సమాజం,తమ దేశం అన్న విధంగా ,ఆలోచిస్తే మానవాళికి మేలు చేసిన వారమవుతామని,ఆ లాంటి గొప్ప వ్యక్తులలో పాఠశాల నిర్మాణ దాత మేడిపల్లి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు ముందు వరసల్లో ఉంటారని కితాబిచ్చారు.నేటి బాలలే రేపటి భావిభారత పౌరులుగా భావించి అత్యాధునిక వసతులతో,అన్నహంగులతో స్కూల్ నిర్మించి ఒక రోల్‌మోడల్‌గా నర్సింహ రెడ్డి అందరికి ఆదర్శమన్నారు.వ్యాస మహర్షి,వేమన వంటి యోగి పుంగవుల వేదాంత పరిమళాలను వికసింపజేస్తూ వివేకనందుడు, మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వంటి మహానీయుల జీవితాలను,వారి సూక్తులను సభలో వెల్లడించారు.అనంతరం పాఠశాల నిర్మాణ దాతలను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం,రాములమ్మ,ఉప సర్పంచ్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ఎంపిపి ఎం.ప్రియాంక,ఎంపిటిసి కాట్నలత, ఎంపిడివో బాల్ రెడ్డి,ఎంఈఓ కృష్ణ రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,రిటైర్డ్ అధికారి సుందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సాయిరెడ్డి,ప్రధానోపాధ్యాయుడు ధనంజయ్ గౌడ్, ఉపాధ్యాయులు ఎవి ధీనిష్,శ్రీ లక్ష్మి,లక్ష్మా రెడ్డి,రాంచాంద్రారెడ్డి,మేడిపల్లి రాంరెడ్డి,మేడిపల్లి విజయ్ కుమార్ రెడ్డి,కాట్న శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవంలో పాల్గొని వెళ్లారు.

## చెగూరులో వెల్లివిరిసిన మతసామరస్యం

**-దర్గాలో పూజలు చేసిన ప్రముఖులు**


ఉర్సు ఉత్సవాల్లో దస్తర్లు తీసికెళ్తున్న మాజీ సర్పంచ్ పాండయ్య

**నందిగామ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చేగూరులో ఉన్న హాజ్రత్ సయ్యద్ నిజాంషాహిద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.చేగూరు ముస్లీం సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చేగూరు మాజీ సర్పంచ్ మామిళ్ల పల్లి పాండయ్య ముఖ్య అతిథిగా హాజరై దస్తర్లు కప్పి పూజలు చేశారు.ఈ వేడుకల్లో పలువురు రాజకీయ ప్రముఖులు,గ్రామస్థులు,పాల్గొన్నడంతో దర్గా ప్రాంగణం మత సామరస్యం వెల్లివిరిసింది.ఈ వేడుకల్లో వార్డు సభ్యుడు లెంకపోతుల రవి,ఎండి అభిగర్, కాలెద్ బబ్ల్యూ,ఆబేద్, ఖదిర్,పైల్వాన్, షరీఫ్,నిసరో, జంగయ్య, నరేందర్, అబ్దుల్లా,ఖరీమ్,తదితరులు పాల్గొన్నారు.

**మీరాపూర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న చెన్నాబాయి తదితరులు

**షాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**
షాబాద్ మండల పరిధిలోని మీరాపూర్ దర్గాలో ఖాజా గరీబ్ నవాజ్ ప్రత్యేక ప్రార్థనలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దర్గా నిర్వాహకులు చెన్నాబాయి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా నిర్వాహకులు చెన్నాబాయి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం నగరానికి చెందిన యువకులు కవాలి నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనేందుకు జిల్లాతోపాటు పక్క జిల్లా నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మహిళ అదృశ్యం**

**మొయినాబాద్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన ఖానపూరం అనుసుయ అదృశ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎన్కేపల్లి గ్రామానికి చెందిన గృహిణి ఖానపూరం అనుసూయ (48) భర్త కీ.శే, బిక్షపతి , తేది 4,02,2023 నాడు అందాజ సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో సంసార విషయంలో గోడవ పడి, ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెల్లినట్లు వెల్లారని, అమే కుమారుడు, ఖానపూరం రజిని కాంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

